# వేట

## అడల్ట్స్ ఓన్లీ!

"మధూ...ఎక్కడికి వెళ్లావ్?" గుమ్మంలోకి అడుగుపెట్టిన కూతుర్ని వుండబట్టలేకప్రశ్నించిందామె తల్లి చంద్రకళ.

నా ఫ్రెండ్ ఇంటికెళ్లానమ్మా. ఎకనామిక్స్ నోట్స్ పారేసుకున్నాను. కవితని అడిగి తెచ్చుకుందామని వెళ్లాను" అప్పటికప్పుడు అబద్ధం కల్పించి చెప్పేసింది మాధురి.

"మరి నోట్సు ఏదీ?"

"రేపిస్తానని చెప్పింది కవిత."

ఆమె చెప్పేది అబద్ధం అని చంద్రకళకి తెలుసు. కానీ వయసొచ్చిన కూతుర్ని ఏమీ అనలేని పరిస్థితి. మౌనంగా వంటగదిలోకి వెళ్లిపోయిందామె.

బెడ్‌రూమ్‌లోకి వెళ్లిన మాధురి ఓణీ విప్పేసి మంచం మీదకి విసిరి టవల్ అందుకుని, లంగా జాకెట్టులో బాత్రూంలోకి దూరింది.

టవల్ ఎదురుగా కొక్కానికి తగిలించి, బాత్రూం డోర్ గడియ పెట్టింది.

తన ఎదురుగా వున్న నిలువుటద్దంలో చూసుకుంటూ ఒంటిమీద వున్న ఒక్కొక్క వలువని వలిచి ఓ మూల వేసి షవర్ ఆన్ చేసింది.

పోత పోసిన విగ్రహంలా వున్న మాధురి నగ్న శరీరం మీద చినుకుల్లా పడుతున్న నీటి తుంపరలు నిలువలేక జారిపోతున్నాయి.

నిలువుటద్దంలో ముగ్ధమోహన సౌందర్యాన్ని చూసుకుని మురిసిపోయింది మాధురి.

'చాలా అందంగా వున్నాను' అనుకుందామె. ఒంటిమీదకి యవ్వనం వచ్చిన దగ్గర నుంచి ఇప్పటివరకూ ఆ మాట కొన్ని వందలసార్లు అనుకుని వుంటుందామె.


ఈ శిల్పాన్ని చూసి ఎవరు మాత్రం పడిపోకుండా వుంటారు. ఎంతటి గ్రీకు వీరుడైనా తన అందానికి దాసుడు కావలసిందే అనుకునేసరికి గర్వంతో ఆమె పెదవులు విచ్చుకున్నాయి.

మాధురి అందరి లాంటి ఆడపిల్ల కాదు. వినయం విధేయత మర్యాద మన్నన తెలియని పోకిరీ పిల్ల. చదివేది బాచిలర్ ఆఫ్ కామర్స్ ద్వితీయ సంవత్సరం. వయసు పద్దెనిమిది. ఎప్పుడూ అత్తెసరు మార్కులే తప్ప కనీసం సెకెండ్ క్లాస్ మార్కులైనా వచ్చిన సందర్భాలు లేవు. చదువు మాట ఎలావున్నా వయసుకి మించిన ఆలోచనలు మాత్రం ఆమెని తప్పుదారి పట్టిస్తున్నాయి.

ఎప్పుడు చూసినా శృంగారపు ఆలోచనలే! యవ్వనం తాలూకు జిగిబిగిలు ఆమె శరీరం వంపుల్లో స్పష్టంగా కనిపిస్తాయి. శరీరమైతే శృంగార శిల్పంలా అందాన్ని సంతరించుకుంది కాని, ఆమె మనసు మాత్రం ఇంకా వికసించలేదు.

ఆడపిల్ల యవ్వనం పువ్వు అయితే, మనసు ముల్లు లాంటిది. మాధురి విషయంలో మాత్రం ఆ ముల్లు బాధ చాలా ఎక్కువైపోయింది. కాలేజీకి వెళ్తున్నప్పుడు, వస్తున్నప్పుడు ఎదురైన కుర్రాళ్లను కళ్లతోనే తినేస్తుంది మాధురి. దానికితోడు ఆమెవి చారడేసి కళ్లు! ఆ చూపులకి తట్టుకోలేక ఫ్లాట్ అయిపోయిన కుర్రాళ్లు ఆమె వెనక పడతారు. అలా కాలేజీ కుర్రాళ్లను ఆకర్షించి ఉదయం, సాయంత్రం తనచుట్టూ తుమ్మెదల్ని తిప్పుకున్నట్టు తిప్పుకుంటుంది. అక్కడితో అయిపోలేదు. తన వెనక తిరుగుతున్న ఆ తుమ్మెదల ఆస్తిపాస్తుల హిస్టరీ తెలుసుకుంటుంది. ఇల్లూ వాకిలీ లేని వాళ్లు, ఆవారాగాళ్ల జోలికి పోదు. ఆస్తిపరుడైతే మాత్రం వాడితో స్నేహం చేస్తుంది. ఎలాగైనా వాణ్ణి బుట్టలో వేసి, వాడిచేత తాళి కట్టించుకుని ఒక్కసారిగా మేడలు, మిద్దెల్లో కాపురం పెట్టేయాలని ఆమె ఆలోచన!

ఇప్పటికి ఇద్దరు ముగ్గురు కుర్రాళ్లను లైన్లో పెట్టడానికి ట్రైచేసి భంగపడిందామె. ఆమె అందానికి ముగ్ధులై 'ఆ అవసరం' కాస్తా తీర్చుకుని వదిలేద్దామనుకునేవాళ్లేగాని, ఆమెను పెళ్లాడి ఇంటి ఇల్లాల్ని చేద్దామనే సదుద్దేశం వాళ్లెవరికీ లేకపోయింది. వాళ్లతో సినిమాలకి, షికార్లకి తిరిగింది. పార్కులకి గీర్కులకి చక్కర్లు కొట్టింది. లాడ్జీలకి, గీడ్జీలకి చెక్కేద్దామని వాళ్లు ట్రైచేసేసరికి, విషయం గ్రహించి నైస్‌గా వాళ్లనుంచి తప్పించుకుంది. అప్పటికే వాళ్లకి మురిపించి ముద్దులు, కవ్వించి కౌగిలింతలు ఇచ్చేసింది. ఆ ఒక్క హద్దు మాత్రం దాటనివ్వలేదంతే! ఆ దాటనివ్వపోవడానికి కారణం స్త్రీ సహజమైన సిగ్గుతోనూ కాదు, శీలం కోల్పోతానేమోననే ఆలోచనతోనూ కాదు, మొదటి అనుభవాలు కావడం వల్ల వాళ్లని అక్కడివరకు వెళ్లనివ్వలేదు!



మాధురి తండ్రి గోవిందరావు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో గుమస్తా. జీతంతో పాటు గీతం కూడా బాగా వెనకేసుకున్నాడు. రెండు ఇళ్ల స్థలాలు కొన్నాడు. రెండు ఇళ్లు కట్టించాడు. ఆస్తులు పెంచుకుంటున్నాడేగాని పిల్లల గురించి పట్టించుకోడు. మాధురి తర్వాత పుట్టింది అనుపమ. ఆమె ఇంకా చిన్నపిల్ల. ఆరవ తరగతి చదువుతోంది. తల్లి చంద్రకళ చాలా నెమ్మదస్తురాలు. భర్త మాట వేదంగా భావించి ప్రతిదానికి సర్దుకుపోయేది. పిల్లల్ని పెంచడంలో ఆమె అశ్రద్ధ చేసిందేమీ లేదు. చెప్పిన మాట వినకుండా, అల్లరిగా పెరుగుతున్న మాధురిని ఎప్పటికప్పుడు అదుపాజ్ఞలలో పెట్టాలని చూసేది. కాని దానివల్ల మొండితనం పెరుగుతుందే తప్ప ఆమెకి బుద్ధిరావటం లేదని గ్రహించిన చంద్రకళ, వయసు పెరిగేకొద్దీ ఆమే మారుతుందని మాధురిని కట్టడి చేయడం మానేసింది. దాంతో ఆమెకి మరింత స్వేచ్ఛ వచ్చేసినట్లయింది.

అడిగినప్పుడల్లా అమ్మ డబ్బిస్తుంది. అయినా తన డబ్బుతో షికార్లు తిరగాల్సిన అవసరం లేదు. కో అంటే కోటిమంది తన వెనక క్యూకట్టి మరీ ఖర్చుపెడతారు. అయితే తన అంతస్తు కంటే ఎత్తైన అంతస్తు వున్న కోటీశ్వరుడికి గాలం వేద్దామని నిశ్చయించుకుని, అప్పటినుంచీ ప్రయత్నిస్తూనే వుందామె. ఇటు తన వయసు కోరికా తీరుతుంది. అటు ఒక్కసారిగా కోట్లకూ పడగలెత్తవచ్చని ఆమె అభిలాష!

★★★



చూసి చూసి, అంచనా వేసి ఓ కోటీశ్వరుడికి 'వల' వేసింది మాధురి. ఆమె చూపుల గేలానికి చిక్కుకున్న ఆ కుర్రాడి పేరు కిశోర్. అతని తండ్రి నగరంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త. నిత్యావసర వస్తువులు ఉత్పత్తి చేసే నాలుగైదు ఫ్యాక్టరీలకి అధిపతి.

ఉదయం
ఎనిమిది గంటలకల్లా ఇంటి బయటకి వచ్చిన మాధురి చకచకా నడిచింది. ఇంటి మలుపు దాటి, సందు దాటి మెయిన్‌రోడ్డు మీదకి వచ్చేసింది. అటూ ఇటూ చూసేసరికి అక్కడికి వంద గజాల దూరంలో రోడ్డువారగా ఆగి కనిపించింది వైట్ సీలో. అది కిశోర్ కారు అని ఆమె ఇట్టే గుర్తుపట్టేసింది. ఆమెని చూసిన కిశోర్ డోర్ ఓపెన్ చేసి ఓ చిరునవ్వు విసిరాడు.

తను ఎంచుకున్న కిశోర్ తనను బంగారంలో ముంచెత్తుతాడని, కార్లు బంగళాలు తన సొంతమవుతాయని అందమైన మెరుపు కలలు కంటోంది మాధురి.

కిశోర్ తనని ప్రేమిస్తున్నాడని నమ్మకం కుదిరిన తర్వాత, అతడు ఒంటరిగా వున్న సమయం చూసి పెళ్లి ప్రస్తావన తీసుకువచ్చింది.

''పెళ్లికి అప్పుడే ఏం తొందర. ముందు మనం కనీసం డిగ్రీ అయినా పూర్తి చేశాం అనిపించుకోవాలి. నాకైతే ఉద్యోగాలు చెయ్యాలని ఉబలాటం అనేది లేదు. నా చదువు పూర్తయిపోతే బిజినెస్ వ్యవహారాలన్నీ నాకు అప్పగించేసి, నా పెళ్లి చేసెయ్యాలని మా నాన్నగారి ఆలోచన. అప్పటివరకూ పెళ్లికి వాయిదా తప్పదు'' అని చెప్పేడు కిశోర్.

అతడు పెళ్లికి అంగీకరించినందుకే ఆమె పొంగిపోయింది. ఇక తనకి డోకాలేదు. కిశోర్ తన 'వల'లో చిక్కాడు. తన చేతుల్లోంచి అతనిక ఎక్కడికీ పోలేడు. తన వలపు వలలో అతణ్ణి ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. తనతోడిదే లోకం అనేంతగా అతణ్ణి 'కట్టి'పడేస్తుంది అనుకోగానే మెదిలిన తీయని ఊహల తలపులు కళ్లముందు కదలాడేసరికి ఆమె పెదవులు దరహాసంతో అరవిచ్చుకున్నాయి.

★★★

ఓరోజు సడెన్‌గా కిశోర్ గార్డెన్ పార్టీ కండక్ట్ చేసి, మాధురికి మెసేజ్ అందించాడు. ఆమె సంతోషంగా తలాడించింది. ''పార్టీకి ఎవరెవరు వస్తున్నారు?''

''ఎవరూ రావడంలేదు. పార్టీ మన ఐదుగురికే!'' చెప్పాడు కిశోర్.

''అదేంటి...?''

''ఇందులో అర్థం కాకపోవడానికి ఏంలేదు'' అంటూ నర్మగర్భంగా నవ్వేడు అతడు. ''రాజేష్, కుమార్, అరవింద్, నువ్వు, నేను... పేరుకి మనం ఐదుగురం పార్టీకి వెళతాం. ఈ వంకన మనకి కావలసినంత ఏకాంతం చిక్కుతుంది. ప్రేమించుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం మనకి వస్తుందా చెప్పు?''

అతణ్ణి గుప్పెట్లో పెట్టుకోవడానికి ఇదీ ఒకందుకు మంచిదే అనిపించిందామెకి.

★★★

ఉదయం ఎనిమిది గంటలకల్లా ఇంటి బయటకి వచ్చిన మాధురి చకచకా నడిచింది. ఇంటి మలుపు దాటి, సందు దాటి మెయిన్‌రోడ్డు మీదకి వచ్చేసింది. అటూ ఇటూ చూసేసరికి అక్కడికి వంద గజాల దూరంలో రోడ్డువారగా ఆగి కనిపించింది వైట్ సీలో. అది కిశోర్ కారు అని ఆమె ఇట్టే గుర్తుపట్టేసింది.

ఆమెని చూసిన కిశోర్ డోర్ ఓపెన్ చేసి ఓ చిరునవ్వు విసిరాడు.

''రాణీవారూ! మీ కోసమే మేము చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నాం.''

కారెక్కి కిశోర్ పక్కన కూర్చుని నాటకపక్కీలో ''అటులనా? ఇప్పటికే కాలహరణమైనది. రథమును కదిలించుము సారథీ...'' అంటూ చిరునవ్వు నవ్వింది మాధురి.

**కోలపల్లి ఈశ్వర్**

వెనుక సీట్లో కూర్చున్న రాజేష్, కుమార్, అరవింద్‌లు పగలబడి నవ్వారు.

కారు స్టార్ట్‌చేసి ముందుకు దూకించాడు కిశోర్.

నగర శివార్లలో వున్న ఫాంహౌస్‌ని చేరుకుంది సీలో. ఇంటిచుట్టూ దట్టంగా చెట్లు న్నాయి. కనుచూపు దూరంవరకు పొలాలున్నాయి. ఆ ఫాంహౌస్ కిశోర్ వాళ్లదే. అప్పుడప్పుడు అతని తండ్రి ఫాంహౌస్ దగ్గరికి విశ్రాంతి కోసం వస్తుంటాడు. ఒకో సారి ఆదివారాల్లో ఫ్యామిలీ మొత్తం అక్కడికొచ్చి సాయంత్రం వరకూ సరదాగా గడిపి వెళుతుంటారు. ఆరోజు ఫాంహౌస్ ఛాయలకి కూడా తండ్రి రాడని తెలుసు. అందుకే గార్డెన్ పార్టీ ఆరోజు ఫిక్స్ చేసాడు.

మధ్యాహ్నం వరకూ మాధురికి సమయమే తెలీలేదు. చాలా సరదాగా గడిచిపో యింది. చెట్లమధ్య దుప్పటి పరచి హోటల్‌లో బుక్‌చేసి తెచ్చుకున్న టిఫిన్ కేరియర్స్ ఓపెన్‌చేసి కబుర్లు చెప్పుకుంటూ బ్రేక్‌ఫాస్ట్ ముగించారు. తర్వాత చతుర్ముఖ పారా యణం, కేరమ్స్‌లాంటి ఆటలాడుకుంటూ మధ్యమధ్యలో సరదాగా జోక్స్ కట్ చేసు కుని హాయిగా నవ్వుకుంటూ ఎంజాయ్ చేశారు.

భోజనాల కార్యక్రమం కూడా అయిపోయిందనిపించారు. భుక్తాయాసం తీర్చుకో వడానికి చెట్లకింద కాసేపు విశ్రాంతిగా కూర్చున్నారు.

రాజేష్, కుమార్, అరవింద్‌లు లోకాభి రామాయణం మొదలుపెట్టారు. కిశోర్, మాధురి మాత్రం ఎదురెదురుగా కూర్చుని ఒకరి కళ్లల్లోకి ఒకరు చూసుకుంటూ మౌన భాష మాట్లాడుకుంటూ ప్రేమను పంచుకుంటున్నారు.

కాసేపటి తరువాత ప్రేమికులిద్దరూ ఒకరికొకరు సైగలు చేసుకుని అక్కడినుండి కదిలారు.

★★★

మాధురిని ఫాంహౌస్‌లోని బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లాడు అతడు.

సినిమాల్లో సెట్టింగ్‌లా చూడముచ్చటగా ఉందా బెడ్‌రూమ్.

ఆమెని నడిపించుకుంటూ మంచం దగ్గరికి తీసుకెళ్లాడు కిశోర్. ఇద్దరూ ఒకరక మైన మత్తులో ఉన్నారు. ఏదో కావాలనే ఆరాటం, తపన వాళ్లని మైకంలో ముంచే సింది.

ఏం జరగబోతోందో మాధురికి తెలుసూనే వుంది. కానీ ఆ జరగబోయేదానికి ఆమె అడ్డు చెప్పదలచుకోలేదు. కిశోర్‌ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఇదే తనకి సరైన అవకాశం. మనసుని అర్పించిన తను తనువుని కూడా అతని సొంతం చేస్తే ఆ తర్వాత ఇక అతను తన వాడవుతాడు. తన ప్రేమకు బందీ అవుతాడు. ఆమె ఆలోచ నల్లో వుండగానే అతడు తన పని తను చేసుకుపోతున్నాడు.

ఆ ఇద్దరూ ఒకటయ్యారు. ఆకాశ అంచుల్లో అన్వేషించి ఆనందాన్ని తమ సొంతం చేసుకున్నారు.

అతడు లేచి వెళ్లిపోయాడు. ఆమె ఇంకా ఆనందపు మత్తులోంచి బయటకి రాలేకపోయింది.

అతడు మళ్లీ తనమీద వాలిపోయేసరికి ఆమె కళ్లు తెరిచి చూసింది. అతడు కిశోర్ కాదు, రాజేష్!

"రాజేష్ ఏమిటిది?" అంటూ అతణ్ణి బలంగా పక్కకి తోసెయ్యబోయింది. కానీ ఆమెకి సాధ్యపడలేదు. ఉండేకొద్దీ రాజేష్ తన పట్టు బిగిస్తున్నాడు. గింజుకుంది. రక్కింది, పెనుగులాడింది. ఏడ్చి మొత్తుకుంది. రాజేష్ పశుబలం ముందు ఆమె ఓడిపోయింది.

తన కోరిక తీర్చుకుని లేచి వెళ్లిపోయాడు రాజేష్.

వెంటనే పైకి లేవబోయింది మాధురి. కానీ మరో రెండు చేతులు ఆమెని మంచం మీద నొక్కిపెట్టాయి. అతడు కుమార్.

ఆమె ఆశ్చర్యంగా చూసి పెనుగులాడుతుండగా తన పని ముగించుకుని వెళ్లిపో యాడు అతడు.

మరు నిముషంలోనే అరవింద్ ఆమె శరీరంతో ఆడుకున్నాడు.

ఆమెకి పైకి లేచే ఓపిక లేకపోయింది. ఎలా వున్నది అలాగే పడిపోయింది. ఆమె కళ్లల్లో నీళ్లు వరద గోదావరిలా పొంగుతున్నాయి.

మరో రెండు నిముషాల తర్వాత చిరునవ్వు నవ్వుతూ ఆ గదిలోకి ప్రవేశించాడు కిశోర్. అతని నవ్వు వెనుక దాగివున్న విషస్వభావం ఆమెకి అర్థమైపోయింది.

కళ్లల్లో నిప్పులు కురిపిస్తూ సీరియస్‌గా చూసిందామె.

"నన్ను ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇంత మోసం చేస్తావా?"

"నిన్ను పెళ్లి చేసుకుంటానని నేనేమీ చెప్పలేదు. నువ్వే ఊహించుకున్నావు. నా పెళ్లి గురించి మా డాడీ ఆలోచన గురించి చెప్పానుగానీ నిన్ను పెళ్లి చేసుకుంటానని చెప్పలేదు. అయినా వయసు వేడిలో ఎన్నో చెబుతాం. అవన్నీ నిజమని నమ్మేయడ మేనా?"

"నామీద ఇంతలా పగ తీర్చుకుంటావా? నేను నీకేం అన్యాయం చేసాను?"

"అంతంత పెద్ద మాటలెందుకు? నువ్వేమైనా పతివ్రతవా? కాలేజీలో ఎంతోమం దిని నీ చుట్టూ తిప్పుకున్నావు. మా నలుగురితో సినిమాలకి, షికార్లకి రెచ్చిపోయి తిరి గావ్. ఇప్పుడు కూడా బాగా ఎంజాయ్ చేశావ్‌గా! ఆ పతివ్రత ఫోజులెందుకు! నీలాంటివాళ్లని చాలామందిని చూశాము. ఇదిగో నువ్వు మాకు పంచిన ఆనందానికి నేనిచ్చే మూల్యం" అంటూ ఓ నోట్లకట్టని టీపాయ్ మీదకి విసిరేసి మరొక్కమాట లేకుండా బయటకి వెళ్లిపోయాడు కిశోర్.

అతడన్న మాటలు ఆ గదిలో ప్రతిధ్వనిస్తు న్నాయి. గాలికి రెపరెపలాడుతున్న నోట్లు ఆమె కళ్లకి కట్టిన ఒక్కొక్క పొరని విప్పేస్తోంది.

తన స్థితిని తాను మరచిపోయింది. అందని ఆకాశానికి నిచ్చెనలు వేసింది. కోరికల గుర్రాలను పరుగులెత్తించింది. ఆడపిల్లకి వుండాల్సిన హద్దుల్ని మర్చిపోయింది. కోటీశ్వరుడికి వల వేశా నని తాననుకుంది. కానీ వల విసిరింది కిశోర్ అని, తను గేలానికి చిక్కుకున్న చేప పిల్లనని తెలుసుకునేసరికి అంతా అయిపోయింది. అందరు ఆడపిల్లల్లా వుండకుండా ఎగిరెగిరి పడి నందుకు తను కోల్పోయిందేమిటో ఆమెకు బాగా అర్థమైంది.

ఆమె నిస్తేజంగా చూస్తూనే వుంది. గాలికి నోట్లకట్టలోని నోట్లు రెపరెపలాడుతూనే ఉన్నాయి.

★

## A జోక్స్

### కష్టం

భర్తను బాగా చూసుకోవాలని తన చెల్లెల్ని ఇంట్లోవదిలి వేరే ఊరికె ళ్లింది ఆ భార్యామణి. ఊరినుండి రాగానే చెల్లెలిని అడిగింది అక్క.

"బావగారిని బాగా చూసుకున్నావా ఏ లోటూ లేకుండా ఏం కష్టం కాలేదు కదా!"

"అన్ని పనులు సులువుగా చేసాను కాని రాత్రిళ్ళు మాత్రం చాలా కష్టమనిపించింది" చెప్పింది చెల్లెలు.

**-విక్కీ** (కరీంనగర్)

### సుత్తి

"పువ్వు పుట్టగానే పరిమళించునన్నట్టు నేను పుట్టగానే ఏం జరిగిందంటే?" తమ శోభనం రాత్రి సుత్తి కొడుతున్న భర్తను చిరాగ్గా చూస్తూ సడన్‌గా భార్య అంది "నేను కాలేజీలో జాయినైన రోజు కాంపస్‌లో చెట్ల ప్రక్క వెళుతుంటే నన్ను రాగింగ్ చేయడానికొచ్చిన ఓ అందమైన అబ్బాయి..."

"ఏం చేశాడు?" ఆత్రంగా అడ్డుపడుతూ అడిగాడు.

"ఏదేదో చేస్తాడని ఆశపడ్డాను. ప్చ్! బాడ్‌లక్! ఇప్పుడైనా ఆ కోరిక తీరుతుందో లేదో ఖర్మ" నిట్టూర్చింది.

### రియల్ కొటేషన్

"ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చింది టైపులో మంచి రియల్ స్టన్నింగ్ కొటేషన్ ఒకటి చెప్పు" అడిగాడు భర్త మొదటి రాత్రి తన భార్యను ముగ్గులోకి దింపుతూ.

"నా పెళ్లి మా బావ చావుకొచ్చిపడింది" చటుక్కున నోరు జారింది భార్య.

**-తమ్మిశెట్టి భుజంగరావు** (పాలకొల్లు)